# శిష్యపర్వతం

పెద్దిపాటి సుబ్బరామశాస్త్రి



శాస్త్రుల్లుగారు, సామాన్యమైన శక్తి కలవాడు. కాని అందరూ వారిని గురించి విశేషమయిన శక్తి గలవాడనుకుంటారు. ఆయన స్నానం, సంధ్య, జపం నియమంగా చేయడమే దానికి కారణం.

అవి పూర్తి అయిన తర్వాత వాకిట్లోకి వచ్చి కూర్చుంటాడు. లోకంలో పడతాడు. అందరితోటీ వ్యవహరిస్తాడు. కొందరకు ఆయనంటే గురి.

గేదె తప్పిపోతే ఆయనను వచ్చి ప్రశ్న అడుగుతారు. ఆయన తనకుతోచినట్లుగా చెబుతాడు. అది దొరుకుతుంది. ఆ దొరికిన వాడికి ఆయనంటే గురి. పాలో, పెరుగో పంపిస్తూ ఉంటాడు.

ఒకడు దృష్టి తగిలిందని వస్తాడు. విభూతి పెడతాడు. ఆవులింతలు తగ్గిపోతాయి. ఒకడి గేదె పాలివ్వదు. దానికి ఫలానావాడిచేత తాడు వేయించుకోమని ఉపాయం చెబుతాడు. అది కూడా ఒక ఉపకారమే. వాడు కృతజ్ఞుడుగా ఉంటాడు. ఆ త్రాడువేసినవాడు దిస్సమొలతో స్మశానంలోకి వెళ్ళి, శవం పాడికట్టిన త్రాడు తీసుకువచ్చి యిచ్చాడని చెబుతాడు.

పిల్లను అత్తవారింటికి పంపడానికీ, కోడలిని ఇంటికి తెచ్చుకోవడానికీ మంచిరోజులు చెప్పమని వచ్చేవారు కోకొల్లలు. ఉపనయనానికీ, వివాహానికీ ముహూర్తాలు పెట్టమని కొందరు వస్తారు. వారిని ఇతరులచేత ఆ పని పూర్తి చేయించుకోమంటారు. వారు ఇతరులచేత ముహూర్తాలను పెట్టించుకున్నా, వీరికి వాటిని చూపించనది వెళ్లరు. అందులో ఏదయినా దోషం కన్పిస్తే, తిరిగి ఆ సిద్ధాంతిగారిచేత, దానిని పరిశీలించమని సలహా ఇస్తాడు.

పెళ్లి తాంబూలాలు పుచ్చుకోవడానికి వీరి యింటికే చాలామంది వస్తారు. ఆ వచ్చినప్పుడు, వారికి తోచిన కానుకలు వీరికి సమర్పించుకొని వెడుతూ ఉంటారు. ఒకప్పుడు వారి యిళ్లకు ఆహ్వానించడం కూడా కద్దు.

వారంతట వారిచ్చినది స్వీకరించడమేకాని, తనకు ఏదీ కావాలని కోరడు. అందుచేత, ఆ గ్రామస్థులకు ఆయనమీద గురి. ఎవరు ఏది అడిగినా కాదనలేకపోవడం ఆయన ప్రత్యేకత.

ఇవి ఇల్లా ఉండగా, ఆయనను మంత్రోపదేశం చేయమని కొందరు వస్తారు. వారిలో అన్ని కులాల వారూ ఉంటారు ఎవ్వరినీ అసంతృప్తితో పంపడం ఆయన కిష్టంలేదు. అందుచేత ఏదో ఒకటి మంత్రంగా ఇచ్చి పంపిస్తూ ఉంటాడు. వారు ఆయనయందు గురివల్ల, ఆ యిచ్చిన మంత్రాన్ని నూరుతూ ఉంటారు. సత్ఫలితాలు కనిపిస్తే, వారికి ఆయన యందు భక్తిశ్రద్ధలు అధికమవుతూ ఉంటాయి.

ఒకమాటు శాస్త్రుల్లుగారి భార్య అడిగింది —

''ఏమండీ ! అడిగినవాళ్లందరకూ మంత్రాలు ఇస్తూ ఉంటారు కదా ! అన్ని మంత్రాలు మీదగ్గర ఉన్నయ్యా ? అని.''

శాస్త్రుల్లుగారు నవ్వాడు. ఊరుకున్నాడు.

ఆమె ఊరుకోలేదు.

''అయితే, నాకుకూడా ఏదయినా మంత్రం ఇవ్వరాదా ?'' అని, అడిగింది.

''నీకు నా మంత్రంమీద గురి లేదు. అందుచేత ఇవ్వను. మంత్రం చెప్పిన తర్వాత, ఇంతేనా ? అని, అంటావు. గురువుమీద గురి ఉన్న వ్యక్తికే మంత్రం ఇవ్వాలి. మిగతావాళ్లకు ఇవ్వకూడదు.''

''మంచి మంత్రం ఇస్తే గురి ఎందుకుండదు ?''

''మంత్రంలో మంచిచెడ్డలు నిర్ణయించుకునే అధికారం నీకు లేదు. గురువు చెప్పాడు కనుక అది మంచి మంత్రమే అని అనుకోవాలి. అప్పుడు మంత్రంమీదా, గురువుమీదా, గురి ఉన్నట్లు.''

''మీరు చెప్పే మాటలన్నీ చోద్యంగా ఉన్నాయి.''

''అల్లాగే ఉంటాయి. శిష్యుడి స్వాతంత్ర్యం అల్లా గురువును ఎన్నుకునేవరకే ! ఆపయిన అతడు స్వతంత్రుడు కాదు. స్వతంత్రంగా వ్యవహరిస్తే గురువుమీద విశ్వాసం లేనట్లు ! గురి లేకపోతే, మంత్రం పనిచేయదు.''

''అట్లాగా !'' అని, ఆమె మూతివిఱుచుకొని లోపలకు వెళ్లిపోయింది.

* * *

ఒక రోజున ఒకడు ''మంత్రం కావాలండీ''

అని వచ్చాడు. నీకు ఇష్టదైవం ఎవరు ? అని అడిగాడు.

'ఆంజనేయస్వామి' అన్నాడు నిబ్బరంగా. ఏడిగా ఒకచోటికి రమ్మని శాస్త్రుర్లుగారు మంత్రం ఇచ్చేశారు. రోజూ నూట ఎనిమిదిసార్లు జపించాలన్నారు. మంత్రం అక్షరాలు ఎవరికీ చెప్పకూడదన్నారు.

ఆ తర్వాత ఇంకొకడు వచ్చాడు. వాడి యిష్టదైవం 'తోకదేవు' డన్నాడు. మంత్రం ఇచ్చేశాడు.

ఆ తర్వాత మరొకడు వచ్చాడు.

ఇష్టదైవం ఎవరంటే శివుడన్నాడు. వాడూ మంత్రాన్ని పొంది తృప్తితో వెళ్ళిపోయాడు.

మరొకడి ఇష్టదైవం 'గంగానమ్మ', వాడూ మంత్రం స్వీకరించి వెళ్ళిపోయాడు

రోజూ ఒకడు శాస్త్రుర్లుగారికి కూరగాయలు ఉచితంగా కొన్ని ఇవ్వడం అలవాటు. వాడి వృత్తి కూరగాయలు కాయించి అమ్ముకోవడం. వాడీ తతంగం అంతాచూస్తూ కూర్చున్నాడు. నిట్టూర్పు విడచి వెళ్ళిపోయాడు.

''మంత్రాలవాళ్ళంతా ఉన్నట్లా వెళ్ళినట్లా?'' అంటూ బయటకు వచ్చింది భార్య.

''అందరూ వెళ్ళిపోయారు.చివరకు కూరగాయల వాడు కూడా వెళ్ళిపోయాడు'' అన్నారు శాస్త్రుర్లుగారు.

''వాడేం పాపం చేశాడు ! వాడికి కూడా ఒక మంత్రం పారవెయ్యక పోయారు ? రోజూ కమ్మగా కూరగాయలు తినిపించే వాడికి మాని, దారినపోయే వాళ్ళందరకూ ఇచ్చారు పాపం !''

''పాపమో ! పుణ్యమో వాళ్ళు నన్నడిగారు, వాళ్ళకిచ్చాను. వీడు నన్నడగలేదు. నేనివ్వలేదు. వాళ్ళు తీసుకుంటూ ఉంటే చూసి, నిట్టూరుస్తూ వెళ్ళిపోయాడు !''

''అడిగిన నాకిచ్చారు కనుకనా ?''

''నీకు నామీద, నా మంతం మీద లక్ష్యం లేదు. ఇప్పుడేగా, మంత్రం పారవేయకపోయారా — అని అన్నావు. అల్లాంటి నీకెందుకు నా మంత్రం?''

''సరేకాని, భోజనాలకు లేవండి''అని లోపలకు వెళ్ళిపోయింది భార్య.

శాస్త్రుర్లుగారు భోజనం చేస్తున్నాడు.

''ఏమండీ ! ఈ మంత్రాలన్నీ ఏవయినా పుస్తకాలలో వ్రాసి ఉంటాయా ? మీ పుస్తకాలన్నీ వెదికాను. మంత్రాల పుస్తకం కనబడలేదు'' అన్నది భార్య.

''అంతపనీ చేశావ్వా ? సొంతంగా మంత్రం చదువుకుందామనుకున్నావా ?''

''పుస్తకంలో ఉంటే, ఒకరు చెప్పేదేమిటి ?''

''గురువు ఇవ్వని మంత్రానికి ఫలితం లేదు.''

''ఎందుచేత ?''

''వాడు గురువు కనుక ! వాడియందు లక్ష్యమే పనిచేస్తుంది కమక !''

''కొందరు బ్రతికి ఉన్న మనుష్యులనే దేవుడుగా భావిస్తారేమిటి ?''

''అది సహజమే ! తల్లిని, తండ్రిని, గురువును దైవంగా భావిస్తారు.''

''నా ఉద్దేశం అదికాదు. వారుకాక బయటి వ్యక్తులను కూడా !''

''జగత్తునంతా దైవ స్వరూపంగా భావించేవారుంటారు.''

''అది కాదండీ! మీకు ఎల్లా చెప్పేది?సంచారం చేస్తూ మహిమలను చూపేవారిని.''

''ఓహో!అదా!వారియందు లక్ష్యం ఉన్నదికనుక వారిని అల్లా భావిస్తారు. భజనలుకూడా చేస్తారు.''

''ఈ జీవితం చాలించిన తర్వాత ఆ మహిమాన్వితులను ధ్యానిస్తే వీరికి ఏమిలాభం ?''

''ఎవరి యిష్టం వారిది. ప్రధానమైనది వీరి మనస్సు కాని, అక్కడున్న శక్తి కాదు. ఆ మనస్సు రామకృష్ణాదులయందు లగ్నం చేసినా, వీరికి ఆ ఫలితం కలుగుతుంది. కాని, వీరికి మనస్సు ఇక్కడ నిలవక, అక్కడకు ఎగబడతారు. ఎవరిని ఏ విధంగా ప్రార్థించినా, వారిని రక్షించేది తానేనని శ్రీకృష్ణ భగవానుడు గీతలో చెప్పాడు.''

''నేను మిమ్మల్ని భగవంతుడనుకున్నా అల్లాంటి ఫలితమే కలుగుతుందా?''

''పతివ్రతల చరిత్రలన్నీ అల్లాంటివేకదా? పతి దుర్మార్గుడైన, ఆ సతి భావన ఆమెనూ ఆమె భర్తనూ రక్షిస్తోంది కదా !''

''నేను మిమ్మల్ని దేవుడనుకోవాలనుకున్నా అనుకోలేక పోతున్నానండి !''

''సంతోషం ! నువ్వు ఆ సాధన చేయలేక పోతే, భగవంతుడి మీదనే లక్ష్యం ఉంచేడం మంచిది. ఎదురుగా ఉన్నవాళ్ళయందు ఏవో దోషాలు కన్పిస్తూనే ఉంటుంది.'

శాస్త్రుర్లుగారు భోజనం చేసి లేచాడు.

* * *

మరురోజు కూరగాయలవాడు వచ్చాడు. కూరగాయలిచ్చికూడా వెళ్ళిపోలేదు. ''ఎందుకు కూర్చున్నావురా ?'' అని, అడిగాడు శాస్త్రుర్లుగారు.

''అందరికీ మంత్రాలిచ్చారు. నేను ఇన్నాళ్ళ నుంచి మిమ్మల్ని నమ్ముకున్నాను కదా— నాకు కూడా ఒక మంత్రం ఇవ్వరాదండీ !''

''నువ్వు ఎప్పుడయినా అడిగావుటరా ?''

''ఇప్పుడు అడుగుతున్నాను కదండీ.''

''ఏ దేవుడిని నువ్వు కొలుస్తావు ?''

''విష్ణుమూర్తినండీ! శంఖం, చక్రం, గద, ఖడ్గం— అన్నీ ఆయనకున్నాయి ! ఎప్పుడూ పచ్చని పట్టుబట్ట కట్టుకుంటాడు. గరుటాలమంతుడి మీద రివ్వున ఎక్కివచ్చి గజేంద్రుణ్ణి రక్షించాడు !''

''సరే! దగ్గరకు రా !''

దగ్గరకు వచ్చాడు.

''బొల్లి గద్దనెక్కు రంగయ్యా ! భోంచేసి పోవయ్యా !'' అని శాస్త్రుర్లుగారు చెవిలో చెప్పాడు మూడు మాట్లు అనిపించాడు.

''తృప్తి కలిగిందా ?'' అన్నాడు.

''బ్రహ్మాండమయిన మంత్రం ! మంచి ఉత్సాహంగా ఉందండి ! అప్పుడే నా దేహంలో కెక్కిపోయింది.'' అని, వెంటనే వెళ్ళిపోయాడు. ఆ రోజు నుంచీ, రోజూ కూరగాయలు తీసుకువచ్చి అక్కడ పెట్టి ఎక్కువసేపు ఉండకుండా వెళ్ళిపోయేవాడు.

మండలం రోజులు గడిచినై.

ఒక రోజున శాస్త్రుర్లుగారు, వాడి వంక తేరిపార చూశాడు.


''అల్లా చూస్తారేమిటండీ ! నేను మీ శిష్య పరమాణువును'' అన్నాడు ,వాడు.


అతని శరీరంలో తేజస్సు ధగధగా ప్రకాశిస్తోంది.

''మంత్రం బాగా పునశ్చరణ చేస్తున్నావా ?'' అన్నాడు శాస్త్రుర్లుగారు.

''అదే పనండీ ! బాగా చేసుతున్నాను !''

''విష్ణుమూర్తి వచ్చి భోజనం చేసి పోతున్నాడా ? గరుత్మంతుడి మీదనే వస్తున్నాడా ?''



# ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

## పిహెచ్. పి. డి. – ఉయ్యూరు

వెనక రూపాయి ఆస్తి లేకపోయినా ఇరవై వేలు కట్నం గుంజిన మా ఆయినా నేనూ పనిచేసి సాయంత్రం వస్తాం. కాని ఆయన వాలిపోయి కాఫీ అంటారు హాయిగా. నేనా కాఫీ అందించి వంటా వార్పూ చేశాకగాని విశ్రాంతి పొందలేకపోతున్నాను. ఉదయం సరేసరి. మా సంపాదనా సమానమే. కాని విశ్రాంతి సమంకాదంటే – యీ వ్యవస్థ లోపమా? మహిళలకు ఎప్పుడు అన్యాయమే జరుగుతోంది.

★ నిజమే – వ్యవస్థ ఏమిటి? అలవాటే కద? తరతరాలుగా మన తల్లులు, మన సమాజం– యీ పురుషాధిక్యతని పాలుపోసి పెంచింది. అదీ ఒక్క తరంలో ఎలా మటుమాయమవుతుంది?... సంధి కాలంలో యిలా కొందరు సమిధలు కాక తప్పదు. తరువాతేనా 'జీవిత' భాగస్వామ్యం వస్తుందని నాకు నమ్మకంలేదు. ఇప్పటికీ – తెస్తే వండిపడేస్తాను. నేనిలా రెండు పనులూ చేస్తూ బానిసలా బ్రతకడం ఎందుకా? అని విసిగిపోతున్నారు – ఉద్యోగినులైన స్త్రీలు – ఆర్థిక అవసరానికికాని ఆడదాని ఉద్యోగంపై మగవారికెప్పుడూ చిన్నచూపే.

## జె. ఆర్. ఆర్. – తుని

ఆడవారు గిన్నెలో పై అన్నం భర్తలకు వడ్డించుతారు. వాళ్లే తినవచ్చునుకదా?

★ తినొచ్చు– ఎవరేనా అలా ముందు తిన కూడదు అంటే! కాని సాధారణంగా భర్తపై పిల్లలపై యింట్లో వారిపై అభిమానం కొద్దీ ఆడది ముందు వాళ్లని గురించి ఆలోచిస్తుంది. తరువాతే 'తను' అనుకుంటుంది. అది రూలు కాదు. ఆడదాని పెద్దమనసు.

## ఎం. ఎవ్. ఆర్. – బైపల్లి

నేను రోజూ ఒక మొక్కకి నీరుపోసి పెంచుతున్నాను. అది పెద్దదై విరిగి నా మీదే పడితే?

★ మీ కర్మ!

## ఎవ్. బి. ఆర్. ఆర్. బెల్లంపల్లి

కులాంతర వివాహం చేసుకుంటే యీ సమాజం ఎందుకు ఎత్తి పొడుస్తుంది?

★ అది మీ అపోహ. ఎవరి బ్రతుకు వారు బ్రతక కల్గిన స్థితిలో వుంటే – మీ వక్తిగత జీవితానికి సమాజంతో సంబంధం ఏమిటి?

## పి. బి. ఆర్. – సికింద్రాబాదు

రోడ్డుమీద నడచి వెడుతూంటే ఒక అమ్మాయిని గేలిచేశాను. దగ్గరకు పిలిచి చెంపమీద ఒకటి అంటించింది. అప్పుడు 'సాగరసంగమమే ప్రణయ' మంటూ పాట అందుకున్నాను. వెంటనే ఆమె చెప్పు తీసింది. లాభంలేదని పారిపోయాను. ప్రతీకారం ఎలా తీర్చుకోను?

★ ఆమె నడిచే రోడ్డంట నడవకుండా వుండడమే – (లేకపోతే యీ కట్టుకథ నమ్మమంటారా?!)

## పి. ఎవ్. పి. – చిట్టివలస

ఇటీవల మా 'ఫ్రెండ్'తో కలసి పక్కన కూర్చుని సినిమా చూశాను. అమ్మాయి చాలా మూడీగా ప్రవర్తించింది. ఎందుచేత?

★ ఎటుపోయి ఎటొస్తుందోనన్న భయం!... సరదాగా మాట్లాడినా మీరిలాగే 'ఇదేమిటే?' అనుకునేవారే!

## జి. వి. – అదోని

మోజు, కోర్కె, మోహం, కామం ఇవన్నీ కలిస్తేనే ప్రేమ పుడుతుందని నేనంటాను. మీరేమంటారు?

★ చాలా ముఖ్యమైనది – ఒకరిపై ఒకరికి 'గౌరవం' వుండడం అన్నది మరిచిపోయారు.

## ఎమ్. జి. ఆర్. – భిలాయి

మనిషి పుట్టి ఏం సాధించాలి?

★ పుట్టినది మనిషిపుట్టుక కనుక ఆ గౌరవం నిలుపుకుంటే చాలు.

ప్రేమంటే లౌ కదూ?

★ కాబోలు!

## దుర్గ – అరసవిల్లి

వంచింపబడిన స్త్రీని యింకా వంచనకు గురి చేయాలనుకునే యీ సమాజం మారేదెప్పుడు?

★ స్త్రీలకు పాలనాధికారంలో ఎక్కువభాగం లభించినప్పుడు.

## ఆర్. డిహెచ్. – ఆర్.,టి.బి.గ్రామ్

కట్నం తీసుకొని పెళ్లాడే మగవాడిని, కట్నం తీసుకోకుండా పెళ్లాడే మగవాడినీ ఏమనాలి?

★ ఇద్దరి కిద్దరే! ఘనకార్యం చేస్తున్నామనుకొంటారు?

## వై.ఆర్.ఎమ్. – దేవరాపల్లి

నాకు కుల, మత, ధనిక, బీద, ఏ మూఢ నమ్మకాలు పట్టింపు లేవు. మరి మీకు?

★ నాకూ లేవు! ఒక్క స్నేహపాత్రత వుందా అన్నదే చూస్తాను.

## వెంకట్ – ఉరవకొండ

అహింసా పరమో ధర్మః అన్న బుద్ధుడు భార్యనెలా వదిలాడు?

★ బుద్ధుడు కాకముందే వదిలాడని చదువుకోలేదా?!

★

---

"మంత్రం అంటే మాటలా అండీ! మీరు చెప్పిందాయె! అల్లాగే వస్తున్నాడండీ! చేతిలో ముద్ద తీసుకుని నోట్లో పెట్టుకు పోతున్నారండీ!"

శాస్త్రుల్లుగారు తెల్లబోయారు.

"రేపు రా! నీకు ఇంకొక సంగతి చెప్పాలి!" అన్నాడు.

"అల్లాగేనండి! గురువుగారి ఆజ్ఞ మీరుతానుటండీ!" అని, వెళ్లిపోయాడు.

శాస్త్రిగారు ఆలోచనలో పడ్డాడు. వీడి పూర్వజన్మ సుకృతం మంచిది. క్రిందటి జన్మలలోనే వీడికి పాప క్షయమయి పోయింది. ఏదో సంచితం కారణంగా ఈ జన్మ ఎత్తాడు. వీడు శిష్యపరమాణువు కాదు– శిష్యపర్వతం. నేను అనేకులకు మంత్రాన్నిచ్చాను. వారు అల్పసిద్ధులు కలిగినవని చెప్పడమే కాని, భగవంతుడు ప్రత్యక్షమయినాడని చెప్పలేదు. నాకెప్పుడూ ప్రత్యక్షం కాలేదు – స్వప్నంలో ఏవో నిదర్శనాలు కనబడడం తప్ప! అని అనుకున్నాడు.



## శిష్య పర్వతం

మరు రోజు కూరగాయలవాడు వచ్చాడు.

"నీకు ఎల్లా చెప్పాలా అని ఆలోచించాను. రేపు నేను నీతో వస్తాను. అవును కాని, వచ్చిన విష్ణుమూర్తి ఎంతసేపు ఉంటాడు?"

"ఒద్దెసేపు ఉండడండీ! నేను రోజూ మీ దగ్గరకు వచ్చి కూరగాయలిచ్చి వెంటనే వెళ్లిపోతానే, అంతసేపట్లో వెళ్లిపోతాడండీ!"

"రేపేమి చేస్తావంటే, అమాంతంగా, ఆ గరుత్మంతుడి కాలు కటిక్కిన వాటేసుకో! అవలీలగా వైకుంఠానికి వెళ్లిపోతావు. ఈ లోకంలో ఏముంది?"

"అంతేనండీ! ఆ పనే చేస్తాను" అని, వెళ్లిపోయాడు.

శాస్త్రుల్లుగారు వెళ్లి వాళ్లయింటి దగ్గర కాపు వేసుకూర్చున్నాడు. కూరగాయలవాడికి మాత్రమే ఆ మహావిష్ణువు కన్పించాడు. చేతిలో ముద్ద ఖాళీ అవడం శాస్త్రుల్లుగారు చూశాడు. వాడుపైకి లేవడం చూశాడు. వెంటనే వాడి కాలు శాస్త్రుల్లుగారు వాటేసుకుని పైకి లేచిపోతున్నాడు.

పైనుంచి శబ్దం విన్పించింది.

"శాస్త్రుల్లుగారిని వదిలేసేయ్" అని.

"మా గురువుగారు నాతోపాటు రావలసిందే!" అని, శిష్య పర్వతం అంటున్న మాటలు కూడా శాస్త్రుల్లుగారికి వినిపించినై.

కూరగాయలవాడి పెళ్లాం, "నా మొగుడు పైకి లేచిపోతున్నాడు, కూడా శాస్త్రుల్లుగారూ పైకి పోతున్నారు" అని, కేకలు వేసింది. చుట్టుప్రక్కలవారు ప్రోగయ్యారు.

అప్పటికేవారు మేఘమండలం దాకా వెళ్లారు.

శాస్త్రుల్లుగారి భార్యకు, కూరగాయలవాడి భార్య తనకు తెలిసిందేదో చెప్పింది.

ఊళ్లోవాళ్లు ఎవరికి తోచినట్లు వాళ్లు చెప్పుకున్నారు. ఆపైన ఏమి జరిగిందో, వారు వైకుంఠానికి ఆ శరీరాలతో వెళ్లారో, ఇంకొక శరీరాలతో వెళ్లారో ఎవ్వరికీ తెలియదు. ఇది పిట్టకథ, కట్టుకథ – అనేవారూ ఉన్నారు. ★